'కమిటీ' బృందానికి ఘన స్వాగతం పలకాలి

మాజీ జడ్పీటీసీ పోలీసు ధర్మారావు

గీసుగొండ, జనవరి 29: సంగెం మండలంలోని పల్లారుగూడకు గురువారం రానున్న రైతు ఆత్మహత్యల అధ్యయన కమిటీ బృందానికి గ్రేటర్ వరంగల్ ధర్మారం వద్ద బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికేందుకు బీఆర్ఎస్ మండల, డివిజన్ నాయకులు, కార్పొరేటర్లు, గ్రామస్థాయి నాయకులు, అభిమానులు, ఉద్యమకారులు భారీ సంఖ్యలో తరలిరావాలని మాజీ జడ్పీటీసీ పోలీసు ధర్మారావు, పార్టీ మండల కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు నేడు ఉదయం 10 గంటలకు ధర్మారం గేటు వద్దకు తరలిరావాలని కోరారు. అక్కడి నుంచి భారీ ర్యాలీ ఉంటుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు రైతులను కడుపులో పెట్టి చూసుకుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆత్మహత్యలు చేసుకునేలా చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సమస్యలు ప్రపంచానికి తెలిసేలా అధ్యయన కమిటీ రాష్ట్రంలో పర్యటిస్తున్నట్లు చెప్పారు.

నేడు పల్లార్‌గూడలో బీఆర్ఎస్ పర్యటన

సంగెం: మండలంలోని పల్లార్‌గూడలో నేడు రైతు ఆత్మహత్యల అధ్యయన కమిటీ పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి సారంగపాణి తెలిపారు. పోచమ్మతండా జీపీ పరిధిలోని మహరాజ్ తండాకు చెందిన రైతు బానోత్ తిరుపతి అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు కమిటీ సభ్యులు నేడు ఉదయం 10 గంటలకు రైతు కుటుంబాన్ని పరామర్శిస్తారని పేర్కొన్నారు. మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావుతోపాటు కమిటీ చైర్మన్, మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, సత్యవతి, జోగు రామన్న, పువ్వాడ అజయ్‌కుమార్, ఎమ్మెల్సీలు కోటిరెడ్డి, యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గోవర్ధన్‌రెడ్డి, బాలకిషన్, అంజయ్య, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాజరు కానున్నట్లు సారంగపాణి తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

సకాలంలో వేసవి ప్రణాళికలు పూర్తి చేయాలి

టీజీఎన్పీడీసీఎల్ సీజీఎం, వరంగల్ సర్కిల్ నోడల్ ఆఫీసర్ రాజు హన్

మాట్లాడుతున్న ఎ.రాజు హన్

హనుమకొండ, జనవరి 29: వేసవిలో మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు రూపొందించిన ప్రణాళిక పనులను సకాలంలో పూర్తి చేయాలని టీజీఎన్పీడీసీఎల్ సీజీఎం(ఆపరేషన్) వరంగల్ సర్కిల్ నోడల్ ఆఫీసర్ రాజు హన్ ఆదేశించారు. హనుమకొండ పెద్దమ్మగడ్డలోని ఎన్పీడీసీఎల్ వరంగల్ సర్కిల్ కార్యాలయంలో బుధవారం వేసవి యాక్షన్ ప్లాన్‌పై సమీక్షించారు. విద్యుత్ డిమాండ్, పనుల వివరాలను డీఈ, ఏడీఈలను అడిగి తెలుసుకున్నారు. వరంగల్ టౌన్, వరంగల్ రూరల్, నర్సంపేట డివిజన్ పరిధిలోని అన్ని సబ్‌స్టేషన్లకు ప్రత్యామ్నాయంగా 33 కేవీ, 11 కేవీ లైన్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. 33 కేవీ, 11కేవీ విద్యుత్ లైన్లు, 33/11 కేవీ సబ్‌స్టేషన్లలోని నియంత్రికల్లో ఓవర్ లోడ్‌పై సమీక్షించారు. పోచమ్మైదాన్, ఎలుకుర్తి సబ్‌స్టేషన్ల సామర్థ్యాన్ని పెంచినట్లు తెలిపారు. ఓవర్‌లోడ్ అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మిగిలిన పనులను ఫిబ్రవరి నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో 474 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు ఓవర్‌లోడ్ కలిగి ఉన్నట్లు గుర్తించగా 104 ట్రాన్స్‌ఫార్మర్లు మార్చామని, మిగతా 370 పనులకు ప్రతిపాదనలు రూపొందించామన్నారు. జిల్లాలో సుమారు రూ. 15 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎస్ఈ మధుసూదన్ రావు, ట్రాన్స్‌కో ఇన్‌చార్జి ఎస్ఈ శ్రీనివాస్, డీఈలు ఆనందం, మల్లికార్జున్, భిక్షపతి, తిరుపతి, హర్జి జాటోత్ పాల్గొన్నారు.

హలో బీసీ చలో వరంగల్‌కు తరలిరావాలి

ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న రాజుయాదవ్

నర్సంపేట, జనవరి 29: హలో బీసీ చలో వరంగల్‌కు బీసీలు అధిక సంఖ్యలో తరలిరావాలని బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షుడు ఆబోతు రాజుయాదవ్ పిలుపునిచ్చారు. పట్టణంలోని అయ్యప్ప ఆలయం ఎదుట బీసీ రాజకీయ యుద్ధభేరి ప్రచార రథాలను బుధవారం ఆయన జెండా ఊపి ప్రారంభించారు. బీసీ రాజకీయ యుద్ధభేరికి బీసీలు భారీగా తరలి వచ్చి సత్తా చాటాలని కోరారు. ప్రతి కుల సంఘం బీసీ రాజకీయ యుద్ధభేరికి మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పైండ్ల గగన్‌కుమార్, గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పంజాల రాజు గౌడ్, గట్టు నాగరాజు, గంజి శేఖర్, హరీష్, శివ, నరేశ్, సాయి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **PEMBARLA RAVI** S/o **CHERALU**, Age: 38, Occu : AGRICULTURE, R/O., H.NO. 2-36, Village : KOLANPALLY, MNDL : RAYAPARTHI, DIST ; WARANGAL , STATE : TELANGANA. Changed my son name from **PENBARLA HOMNNATH** TO **PEMBARLA ABHIRAM** for all purposes.

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.

NTW-326545

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

'మత్తు' నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

- విద్యాసంస్థల సమీపంలో దుకాణాలు ఏర్పాటు చేయొద్దు
- అనుమానాస్పద ప్రాంతాల్లో నిఘా పెంచాలి
- సమీక్షలో కలెక్టర్ సత్య శారద

కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ సత్యశారద

ఖిలావరంగల్, జనవరి 29: జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ శారద సంబంధిత శాఖలను ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం ఆమె మత్తు పదార్థాల నియంత్రణపై ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్‌తో కలిసి సమీక్షించారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. విద్యాసంస్థల సమీపంలో వంద మీటర్ల మేర ఎలాంటి కిరాణా దుకాణాలు ఉండకూడదనే నిబంధనలు అమలు చేయాలన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలను విక్రయించే అనుమానాస్పద ప్రాంతాల్లో నిఘాను పటిష్టం చేయాలని ఆదేశించారు. తరచూ పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని ఇంటర్ కాలేజీల్లో ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సహాయం తీసుకోవాలన్నారు. కళాశాలల విద్యార్థుల ప్రవర్తనను వలంటీర్లు గమనించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

వసతి గృహ భవన నిర్మాణ పనుల పరిశీలన

దేశాయిపేటలో రూ.4 కోట్లతో నిర్మిస్తున్న ప్రభుత్వ ఉద్యోగినుల వసతి గృహ భవన పనులను కలెక్టర్ సత్య శారద బుధవారం సాయంత్రం పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, డీఆర్డీవో కౌసల్యాదేవి, డీడబ్ల్యూవో రాజమణి, వరంగల్ తహసీల్దార్ ఎండీ ఇక్బాల్, మెప్మా డీఎంసీ రేణుక పాల్గొన్నారు. అనంతరం కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు పనులపై డీఎఫ్‌వో అనూజ్ అగర్వాల్‌తో కలిసి కలెక్టర్ సమీక్షించారు. మహిళలకు ఉపాధి అవకాశాలు పెంచడం, తూర్పు నియోజకవర్గంలో సోలార్ పవర్ ప్లాంట్, డెయిరీ ఫాం ఏర్పాటు తదితర అంశాలపై కలెక్టర్ మాట్లాడారు. సమీక్షలో ఏకోటెక్ వైస్ అధ్యక్షుడు కేఎస్‌రెడ్డి, డీహెచ్‌వో సంగీతలక్ష్మి, జడ్పీ సీఈవో రాంరెడ్డి పాల్గొన్నారు.

'పెద్దిని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ నేతలకు లేదు'

నర్సంపేట, జనవరి 29: నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ నాయకులకు లేదని బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వేణుముద్దుల శ్రీధర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 100 రోజుల్లో 6 గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి 400 రోజులైనా అమలు చేయలేదన్నారు. ప్రతిపక్ష నేతలుగా ప్రజల పక్షాన మాట్లాడడం ప్రజాస్వామిక హక్కు అన్నారు. నర్సంపేట నియోజకవర్గ చరిత్రలో జరగని అభివృద్ధిని గత బీఆర్ఎస్ హయాంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేశారని గుర్తుచేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యే దొంతి నర్సంపేటకు ఒక్క రూపాయి తీసుకురాలేదని విమర్శించారు. కబ్జాలు, కమీషన్లు, వాటాలు, వసూళ్లు, అరాచకాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ నాయకులను నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

సంగెం, జనవరి 29: చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి చెందిన ఘటన మండలంలో జరిగింది. పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన ననుమాస ఆంజనేయులు(64) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నెల 28న మద్యం తాగిన అతడు తాను వ్యవసాయ బావి వద్దకు వెళ్తున్నాని చెప్పి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు బావి వద్దకు వెళ్లి చూడగా నోటి నుంచి నురగలు కక్కుతున్నాడు. ఏమైందని అడుగగా పురుగుల మందు తాగినట్లు చెప్పాడు. వెంటనే అంబులెన్స్‌లో ఎంజీఎం దవాఖానకు తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. అతడి భార్య పుష్పనీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎల్.నరేశ్ తెలిపారు.

'రాష్ట్ర కౌన్సిల్‌ను విజయవంతం చేయాలి'

కాశీబుగ్గ, జనవరి 29: వరంగల్ హంటర్‌రోడ్డులోని ఐరన్ అండ్ సిమెంట్ మర్చంట్ అసోసియేషన్ హాల్‌లో ఈ నెల 31న జరగనున్న బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కౌన్సిల్‌ను విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. ప్రస్తుత సమాజంలో బీసీలు సామాజికంగా, రాజకీయ, ఆర్థిక రంగాల్లో ఎదుర్కొంటున్న సమస్యలు, కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు అలవంబిస్తున్న విధానాలు, జనాభా ప్రాతిపదికన చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు, రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపు, బడ్జెట్‌లో బీసీల అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద మొత్తంలో నిధులు, సంక్షేమ పథకాల అమలు తీరుపై సమావేశంలో చర్చిస్తామనని తెలిపారు.

నేడు ఎన్విరాన్‌మెంటల్ పరీక్ష

గిర్మాజీపేట, జనవరి 29: ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాల మేరకు గురువారం ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకు ఎన్విరాన్‌మెంటల్ పరీక్ష నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి డీఐఈవో కాక మాధవరావు తెలిపారు. అలాగే, శుక్రవారం ఇంటర్ ఫస్టియర్, శనివారం ఇంటర్ సెకండియర్ ఇంగ్లిష్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తామని, విద్యార్థులు విధిగా హాజరు కావాలని సూచించారు.

నేడు గాంధీ విగ్రహానికి వినతి

గిర్మాజీపేట, జనవరి 29: గత అసెంబ్లీ ఎన్నికల్లో 420 మోసపూరిత హామీలు ఇచ్చి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గురువారంతో 420 రోజులు పూర్తవుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ అధిష్టానం పిలుపు మేరకు గాంధీ వర్ధంతి సందర్భంగా స్టేషన్‌రోడ్‌లోని గోవిందరాజులస్వామి ఆర్చి ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేయన్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

'చర్చి అక్రమ నిర్మాణాన్ని ఆపాలి'

ఖిలావరంగల్, జనవరి 29: రాయపర్తి మండలంలోని గన్నారం గ్రామంలో సర్వే నంబర్ 107 ప్రభుత్వ భూమిలో కొందరు అనుమతులు లేకుండా నిర్మిస్తున్న చర్చి పనులను వెంటనే నిలిపివేయాలని విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి వరంగల్ విభాగ్ సహ కార్యదర్శి శ్రీరామ్ ఉదయ్‌కుమార్ కోరారు. ఆయన ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం బుధవారం వరంగల్ కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సంధ్యారాణిని కలిసి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమిలో సిలువ నాటి డేరా వేయడంతో పాటు చర్చి నిర్మాణానికి చర్యలు చేపట్టారని ఆరోపించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ప్రతినిధులు అబ్బరబోయిన ప్రవీణ్‌కుమార్, కుక్కల సాయికిరణ్ పాల్గొన్నారు.

హక్కులపై విద్యార్థులకు అవగాహన

దుగ్గొండి, జనవరి 29: మహిళలు చదువుతో సాధికారత సాధించొచ్చని జెండర్ స్పెషలిస్ట్ రమాదేవి అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో బుధవారం ఆమె విద్యార్థులకు బేటీ బచావో.. బేటీ పడావోపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిషేధ చట్టం, బాలల ప్రాధాన్యాన్ని వివరించారు. సోషల్ మీడియాపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆపద సమయంలో హెల్ప్‌లైన్ నంబర్లు 1098, 100, 181, 112, 14567, 155326, 1930ను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎ.రామస్వామి, ఉపాధ్యాయులు అహ్మద్, మహేశ్, అరుణ, లీలావతి, సుశీల, సంధ్య, శ్రీనివాస్, సునీత, జుమ్మిలాల్ పాల్గొన్నారు.

పశువుల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి

రాయపర్తి, జనవరి 29: రైతులు పశువుల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య కోరారు. ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ సారథ్యంలో బుధవారం మహబూబ్‌నగర్ గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని మండల పశు వైద్యాధికారి వీరగోని శ్రుతితో కలిసి ప్రారంభించారు. పశు సంపదను కాపాడుకొని భావితరాలకు కానుకగా అందించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, డైరెక్టర్లు పుల్లూరు దామోదర్, మహ్మద్ ఖాజామియా, ఎద్దు శ్రీను, నానునాయక్, పశు వైద్యులు రాజేందర్, గిరగాని సుధారాణి, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

పద్మశాలీలకు రాజ్యాంగ పదవులు కేటాయించాలి

పద్మశాలీ సంఘం జాతీయ పూర్వ అధ్యక్షుడు ఈగ మల్లేశం

వర్ధన్నపేట సమావేశంలో మాట్లాడుతున్న ఈగ మల్లేశం

వర్ధన్నపేట, జనవరి 29: పద్మశాలీలకు దమాషా పద్ధతిలో రాజ్యాంగ పరమైన పదవులు కేటాయించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, పద్మశాలీ సంఘం జాతీయ పూర్వ అధ్యక్షుడు ఈగ మల్లేశం డిమాండ్ చేశారు. వర్ధన్నపేట పట్టణంలో బుధవారం జరిగిన పద్మశాలీ సంఘం మండల విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పద్మశాలీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జనాభా ప్రాతిపదికన పదవులు కేటాయించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 11.3 శాతం ఉన్న పద్మశాలీలు సంఘటితంగా అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 2న హనుమకొండలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరగనున్న బీసీ యుద్ధభేరికి పద్మశాలీలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని మల్లేశం పిలుపునిచ్చారు. అనంతరం పద్మశాలీ మండల కమిటీ ప్రతినిధులు ఈగ మల్లేశంను సత్కరించారు. సమావేశంలో బాసాని చంద్రప్రకాశ్, దుస్సా శివశంకర్, బాల్నె శరత్‌బాబు, చంద మల్లయ్య, కందగట్ల నరహరి, మార్త సారంగపాణి, వలువదాసు శ్యామ్‌సుందర్, బిట్ల రవి, గాడిపెల్లి రాజేశ్వర్, కందగట్ల సంజీవ, సిందం లక్ష్మీనారాయణ, పాశికంటి రాంచందర్, పెద్దూరి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి: ఎంవీఐ

నర్సంపేట: మాట్లాడుతున్న ఎంవీఐ శోభన్‌బాబు

నర్సంపేట, జనవరి 29: ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఎంవీఐ శోభన్‌బాబు అన్నారు. పట్టణంలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లోని విద్యార్థులకు బుధవారం సాయంత్రం రోడ్డు సేఫ్టీపై అవగాహన కలల్పించారు. ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుంటే వాహనాలు నడుపొద్దని కోరారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని కోరారు. సెల్ ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దన్నారు. కార్యక్రమంలో ఏఎంవీఐ ఉదయ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాహనదారులకు అవగాహన

ఖానాపురం/నల్లబెల్లి: ప్రతి వాహనదారుడు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని దుగ్గొండి సీఐ సాయిరమణ సూచించారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బుధవారం మండల కేంద్రం శివారులో పోలీసులు వాహనాదారులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. వాహనదారులు సరైన పత్రాలు కలిగి ఉండాలని, మితిమీరిన వేగం పనికిరాదని సూచించారు. పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణికలను తరలించొద్దన్నారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై రఘుపతి, ప్రొబేషనరీ ఎస్సై హేమలత పాల్గొన్నారు. అలాగే, నల్లబెల్లి మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఎస్సై గోవర్ధన్ వాహనదారులకు అవగాహన కల్పించారు. మద్యం తాగి వాహనాలు నడపొద్దని కోరారు. అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్ కాల్స్ వస్తే స్వీకరించొద్దన్నారు.

'అక్రమ డిప్యుటేషన్లు రద్దు చేయాలి'

నినదిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

నల్లబెల్లి, జనవరి 29: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అక్రమ డిప్యుటేషన్లు రద్దు చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలకేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేశ్ నేతృత్వంలో బుధవారం నిరసన తెలిపారు. సర్కారు బడులను అభివృద్ధి చేయాల్సిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విద్యార్థులు లేరనే సాకుతో ఉపాధ్యాయులను డిప్యుటేషన్లపై పంపిస్తూ ప్రైవేట్ స్కూళ్లను బలోపేతం చేసే దిశగా ప్రణాళికలు రూపొందిస్తుండడం హేమన్నారు. మేడెపల్లి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని గొలకలపల్లె, రామారావుతండా, లక్ష్మీతండా, లైన్ తండా, బజ్జుతండాతోపాటు కొండైల్‌పల్లె ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై పంపించారన్నారు. శనిగరం, బోల్లోనిపల్లె పాఠశాలల్లో విధులు నిర్వర్తించాల్సిన ఉపాధ్యాయులు డిప్యుటేషన్ లేకుండానే ముచ్చింపుల, రేలకుంట పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్నారని ఎంఈవో చెప్పడం ఆశ్చర్యానికి గురిచేస్తున్నదని వాపోయారు. ఇలాంటి ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి భట్టు సాంబయ్య, జంపయ్య, జనార్దన్, కౌశిక్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ అంత్యక్రియల్లో పాల్గొన్న పెద్ది

రేలకుంటలో నిర్మల అంత్యక్రియల్లో పాల్గొన్న పెద్ది

నల్లబెల్లి, జనవరి 29: మండలంలోని రేలకుంటకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రసపుత్ర రాజూ నాయక్ భార్య, అంగన్‌వాడీ టీచర్ నిర్మల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి బుధవారం గ్రామానికి చేరుకొని మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం నిర్మల అంత్యక్రియల్లో పాల్గొన్నారు. పెద్ది వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, ప్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, కోటిలింగాచారి, శివాజీ, మాజీ సర్పంచ్‌లు రత్నాకర్‌రావు, వెంకటేశ్వర్లు, గుగులోత్ సారయ్య, జూనూరి అశోక్, రాంబాబు ఉన్నారు. అలాగే, ఐసీడీఎస్ సీడీపీవో మధురిమ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తర్వాత నిర్మల అంత్యక్రియలకు రూ. 20 వేల ఆర్థిక సాయం అందించారు. పరామర్శించిన వారిలో యూడీసీ రెహమాన్, సూపర్‌వైజర్లు అరుణ, ఝాన్సీరాణి, అంగన్‌వాడీ కార్యకర్తల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను జయప్రదం చేయాలి

రాయపర్తి, డిసెంబర్ 29: గ్రామీణ క్రీడాకారుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలు, ఆటలోని ప్రతిభా పాటవాలను వెలికి తీయాలన్న సంకల్పంతో ఫిబ్రవరి 2న మైలారంలో ప్రారంభించనున్న ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను క్రీడాకారులు విజయవంతం చేయాలని నిర్వాహకులు ఉల్లెంగల శివమణి, బొమ్మినేని గౌతమ్‌రెడ్డి, గబ్బెట ప్రవీణ్ కోరారు. బుధవారం మండలకేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు. మారుమూల, గ్రామీణ ప్రాంతాలు, గిరిజన తండాల్లోని యువతీ యువకుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఆసక్తిగల వారు మరిన్ని వివరాలకు 9949107598, 9059799284, 8106716790 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

రామయ్యకు నివాళులర్పిస్తున్న నన్నపునేని నరేందర్

బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ

గిర్మాజీపేట, జనవరి 29: వరంగల్ చౌరస్తాలోని బండెల్లివీధికి చెందిన తోట రామయ్య అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రామయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నరేందర్ వెంట 34వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమికి రమేశ్‌బాబు, కే రమేశ్, బీఆర్ఎస్ నేతలు ఉన్నారు.

వెంకటమ్మ కుటుంబానికి సరుకులు అందజేస్తున్న ప్రతినిధులు

బాధిత కుటుంబాలకు సరుకులు అందజేత

రాయపర్తి, జనవరి 29: మైలారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేశారు. మైలారానికి చెందిన సంగ అనసూర్య, ఎనగందుల నారాయణ, మహబూబ్‌నగర్ గ్రామానికి చెందిన ఏసీరెడ్డి వెంకటమ్మ ఇటీవల మృతి చెందారు. ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ సారథ్యంలో శ్రీనివాస్‌రెడ్డి బీఆర్ఎస్ నేతలు, ఫౌండేషన్ ప్రతినిధులతో ఒక్కో కుటుంబానికి 50 కేజీల బియ్యం, వంట నూనెలు, నిత్యావసరాలు అందజేశారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు రంగు కుమార్, లేతాకుల రంగారెడ్డి, గజవెల్లి ప్రసాద్, మహ్మద్ యూసఫ్, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, పరుపాటి రవీందర్